# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 214
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
మే 24, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## విద్యార్థి జీవితంలో టీచర్ పాత్ర గొప్పది

- ప్రభుత్వ పాఠశాలల్లోనూ పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ పెట్టాలి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

8లో..





# ఎవరా.. దెయ్యాలు?

- కాకరేపుతున్న కవిత వ్యాఖ్యలు
- బీఆర్ఎస్‌లో ఏం జరుగుతోందంటూ చర్చ
- మరి 'దేవుడు' ఏం చేస్తున్నాడంటున్న ప్రత్యర్థి పార్టీలు
- కుమ్ములాటలు తప్పవంటూ ప్రతిపక్షాల విమర్శలు

వివరాలు2లో..

కేసీఆర్ దేవుడు.. కానీ ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలు ఉన్నాయి. వాళ్ల వల్ల చాలా నష్టం జరుగుతోందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీలో దుమారం రేపుతున్నాయి. అమెరికా నుంచి వచ్చిన వెంటనే ఆమె మీడియాతో మాట్లాడిన మాటలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారాయి. కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలెవరన్న చర్చ హాట్ టాపిక్ గా మారింది. కేసీఆర్ కు దగ్గరగా ఎవరెవరు ఉంటున్నారంటూ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఆరా తీస్తున్నారు. ఎవరికి వారు కొన్ని పేర్లను ఆపాదిస్తూ రచ్చరచ్చ చేస్తున్నారు. మరికొందరైతే కవిత చెప్పిన దెయ్యాలు ఎవరో కూడా ఆమే చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. అయితే గత కొంత కాలంగా కవితను పార్టీకి దూరం పెడుతున్నందునే అసహనంతో ఆమె అలా మాట్లాడి ఉంటుందా లేక కేసీఆర్ కు దగ్గరగా ఉంటున్న కుటుంబ సభ్యులను ఉద్దేశించి కవిత అలా మాట్లాడి ఉంటుందా అన్న చర్చ సాగుతోంది. కేసీఆర్ దేవుడైతే చుట్టూ ఉన్న దెయ్యాలను ఎందుకు నిలువరించలేకపోతున్నారన్న వాదన వినిపిస్తోంది. కేసీఆర్ లో మునుపటి పటిమ లేనందునే దెయ్యాలు పెచ్చుమీరిపోతున్నాయని బీఆర్ఎస్ ను నమ్ముకున్న వారు అభిప్రాయపడుతున్నారు. పార్టీలో ఐక్యత లేకుంటే మనుగడ కష్టమని హెచ్చరిస్తున్నారు.

– వరంగల్ వాయిస్ ప్రతినిధి

## పుష్కర స్నానం చేసిన గంట రవికుమార్



8లో..

## ఎంజీఎంలో మెరుగైన వైద్యం అందించాలి

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- ఎమ్మెల్సీ బస్వరాజు, కుడా చైర్మన్ ఇనగాలతో కలిసి ఆకస్మిక తనిఖీ

2లో..





## నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండ

### చెక్కులు పంపిణీ చేసిన మధుసూదనాచారి

భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి శనివారం పంపిణీ చేశారు. రంగయ్యపల్లి గ్రామానికి చెందిన బింగి భిక్షపతి, కొత్తగట్టు గ్రామానికి చెందిన సంపత్, కన్నెబోయిన ఐలయ్య, బంగ్లాపల్లి గ్రామానికి చెందిన గోనెల అశోక్, చింతలపల్లికి చెందిన రెడ్డబోయిన కుమార్, ముష్క నర్సయ్య, పర్ష అఖిల తదితరులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. – వరంగల్ వాయిస్, భూపాలపల్లి